


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 22-1-2026 పేజీలు : 13


## ఉజ్వల, భవిత మీది భరోసా మాది

ప్రతీ మహిళ,

ఆడపిల్ల ఉజ్వలముగా

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 21 ( ప్రజాజ్యోతి) :** మహిళలు, పిల్లలకు వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వలభవిత మీది -- భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉజ్వల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిదులు గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలు, పిల్లల హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఫ్లాగ్?షిప్ ప్రోగ్రాం ని ప్రతి బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో ..

మిగతా 9లో...

# ఇటు సంతోషం.. అటు నిరీక్షణ..



**సన్న రకానికి బోనస్ అందించిన ప్రభుత్వం**

**యాసంగి బోనస్‌కు రైతుల ఎదురు చూపు**

**వరంగల్, జనవరి 21 :** సన్న రకం వరి సాగు వైపు రైతులను మళ్లించడానికి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రూ.500బోనస్ సంతోషాన్ని కలిగిస్తున్నది. అయితే పాత బకాయిల కోసం నిరీక్షణ నిరాశపరుస్తోంది. జిల్లాలో వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు పూర్తి చేశారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించినట్లుగానే క్వింటాలుకు రూ 500 బోనస్ చెల్లిస్తూ వస్తున్నారు. గత యాసంగి సీజన్లో విక్రయించిన సన్న రకం ధాన్యం బోనస్ కోసం రైతులు దాదాపు తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సన్న రకం పాత బకాయిలను చెల్లిస్తామని ప్రకటించడం కొత్త రైతులకు ఉరట ఇచ్చినా, చెల్లింపులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితుల్లోనే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిని కూడా త్వరలోనే జమవుతాయని చెబుతున్నారు. యాసంగి ధాన్యం బోనస్ కోసం రైతులు ఎదురు చూడక తప్పడం లేదు.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం..

మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, జనవరి 21, (ప్రజా జ్యోతి):** త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం పరకాల పట్టణంలోని 4వ, 16వ వార్డులకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీ విధానాలపై తీవ్ర అసంతృప్తితో తమ పదవులకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ "ప్రజల సమస్యలపై పోరాటం చేయలేని కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి, తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయం. బీఆర్ఎస్ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. పరకాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం" అని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో ఏకు రమేష్, మోరే రాజకుమార్, గోవిందు రాజేందర్, మోరే సారంగపాణి, బొచ్చు దేవరాజు, గోవింద రాజు, పసుల పవన్ కళ్యాణ్, కోగిల శ్రీకాంత్, గోవింద అజయ్, నిశాంత్ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సోలార్ లైట్లు ఆవిష్కరించిన తహసిల్దార్ దండు శ్రీనివాస్

**మహాముత్తారం,జనవరి 21. ప్రజాజ్యోతిః**
నేషనల్ అగ్రో ఫౌండేషన్ మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది.బుధవారం ఎమ్మార్వో శ్రీనివాస్ సోలార్ లైట్ ఆవిష్కరణ చేశారు.ఈ ఏర్పాటుకు సహకరించిన నేషనల్ అగ్రో ఫౌండేషన్ కు , మరియు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ కు మరియు మహాముత్తారం ప్రాజెక్ట్ మేనేజర్ రూభాన్ ఇంజనీర్ శ్రీకాంత్ కమ్యూనిటీ ఆర్గానేజర్ చాకినాల సునీల్ లకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యుటీ ఎమ్మార్వో సందీప్, మరియు లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్, తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు, ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు



లింగమళ్ల సదవలి రావు మండల అధ్యక్షుడు రామగిరి రాజు ప్రధాన కార్యదర్శి పులియాల సురేష్ తెలంగాణ ఉద్యమ నాయకులు బానోత్ రాజు నాయక్, జనగాం రాజయ్య, పులియాల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు 420 హామీలను అమలు చేయాలని ప్రజా నిరసన ర్యాలీ

**ముఖ్యఅతిథి మాజీ ఎమ్మెల్యే పెద్ది**






**నర్సంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)ః**
నర్సంపేట మున్సిపాలిటీ,అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు,420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట మున్సిపాలిటీ బిఆర?స్ పార్టీ ఆధ్వర్యంలో అంబేత్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర?స్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయింది ఆనాడు ఇచ్చినా 6 గ్యారెంటీలని 420 హామీలతో ప్రజలను మోసం చేసి గెలిచిన ఎమ్మెల్యే , ముఖ్యమంత్రి నెరవేర్చకుండా తప్పించుకు తిరుగుతున్నారు.మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నా నేపథ్యంలో ప్రజలు నిలదీస్తారనే భయంతో పునాదిరాళ్ల పేరు మీద వందల చోట్ల గుర్తింపు లేనటువంటి పనులు శిలాఫలకాల వే స్తున్నారు అవన్నీ కూడా నయా మోసం, నయాదగా రెండేళ్ల కిందట కాంగ్రెస్ పార్టీ మార్పు అని చెప్పి నినాదం ఇచ్చి ప్రజలను మోసం చేసిందిమున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే మోసానికి కాంగ్రెస్ పార్టీ ఒడిగడుతుంది ..ఈ నిధులన్నీ నేను శాసనసభ్యుడిగ కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట అభివృద్ధి కోసం ప్రతి ఇంచు సిసి రోడ్డు గ్యాపు లేకుండా నిధులు తీసుకురావడం జరిగింది .ఆనాడు మిషన్ భగీరథ పైప్లైన్ మంచినీటి సరఫరా కోసం పైపులను తవ్వకాలు, ఇంటర్నెట్ కొరకు పైపు, నేచురల్ గ్యాస్ మూడు పైపులైన్లు వేసి పనులు ప్రారంభించలనుకున్నాం, ఇంతలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది.బిఆరస్ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత ఆ పనులను కొనసాగించకుండా ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి నిధులను ఆపి పక్కకు పెట్టిండు నేను తీసుకువచ్చిన నిధులను కొత్త కాగితం పెట్టి ఆయనే తీసుకొచ్చిన అని శంకుస్థాపన చేస్తున్నాడు రెండేళ్ల నుంచి అభివృద్ధి కుంటుపడింది నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను ఒప్పించి పాకాల ఆడిటోరియం ఏసీ ఫంక్షన్ హాల్ ఏడు కోట్ల రూపాయలు తో తీసుకువచ్చి పని పూర్తి చేసి నర్సంపేట ప్రజలకు పెళ్లిళ్లకు అన్ని రకాల ఫంక్షన్లకు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రజలకు రాకుండా అడ్డుకుంటున్నారు దాన్ని పూర్తికానివ్వడం లేదు..ఎన్నిసార్లు నిరసన వ్యక్తం చేసిన నోరు విప్పి మాట్లాడడం లేదు ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఎక్కడికక్కడ ఆగిపోయింది. నర్సంపేట లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కుల సంఘాల సంబంధించి ఆనాడు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసి ఆ జీవో చెల్లదు అని చెప్పారు.డిసెంబర్ 30వ తేదీన మున్సిపాలిటీకి బి ఆర్ ఓ రిలీజ్ కేటాయిస్తూ ఆ జీవోను పొడిగించింది.దీనిపై ఇటీవల నేను ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడితే కాంగ్రెస్ నాయకులు రెచ్చగొట్టే మాటలు, చిల్లర మాటలు మాట్లాడుతూ వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారురెచ్చగొట్టే మాటలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడిస్తున్నారు. విద్యార్థులకు స్కూటీని ఇస్తామని మోసం చేశారు,పెళ్లిలైన అక్క చెల్లెలను తులం బంగారం అని చెప్పి మోసం చేశారు సిగ్గులేకుండా మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఓట్ల కొరకు కొత్త గ్రామ తెరలేపింది.రూల్ ప్రకారం దరఖాస్తు చాలాన్ నిన్ననే సబ్మిట్ చేసాం పోలీస్ అధికారులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు నిరసన ర్యాలీ విజయవంతం అయితే మున్సిపాలిటీ ఎన్నికల మీద ప్రభావం పడతదని చెప్పి వారి పట్ల ఉన్న వ్యతిరేకత బయటికి వస్తాదని చెప్పి నిరసన ర్యాలీకి మేము అనుమతి ఇవ్వమని చెప్పారుఒకవేళ మీరు నిరసన చేస్తే కేసులు పెడతాం అని తప్పుడు మాటలు మాట్లాడినారు చట్టంలో అందరికీ సమాన హక్కులు ఉన్నాయి, బిఆర?స్ పార్టీ నక్సలైట్ల పార్టీ కాదు, నిషేధిత పార్టీ కాదుబిఆర?స్ పార్టీ ప్రాణాలను అడ్డంపెట్టి తెలంగాణ తెచ్చిన పార్టీ, స్వరాష్ట్ర తెలంగాణ కొరకు కొట్లాడిన పార్టీఎవరైతే దొంగలు గా తప్పించుకుని తిరుగుతున్నారో వారికి ప్రజలు అవకాశం కల్పించారు నిరసన ర్యాలీ నీ అడ్డుకునే ప్రయత్నం చేశారు వీటన్నిటికీ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్తారు, మార్పు నినాదాన్ని ప్రజలు మళ్ళీ ఎత్తుకుంటున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు భరించలేనీ అరాషకాలను, అక్రమ దందాలను చేస్తున్నారునర్సంపేటలో కాంగ్రెస్ వస్తే వ్యాపారాలు నడవవు, ప్రశాంతత వాతావరణము ఉండదు వార్డుకు ఒక రౌడీ తయారవుతాడు రౌడీ షీటర్లు పెరిగిపోతారు రౌడీయిజం పెరుగుతాది.ప్రజలు ఆలోచిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, పట్టణ ప్రధాన కార్యదర్శి,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు,అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు,వార్డు ఇన్చార్జి లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

**ప్రిన్సిపాల్ సరిత**

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**రాయపర్తి సాంఘిక సంక్షేమ



గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి నిర్వహించే దరఖాస్తు గడువు బుధవారం తో ముగియనున్నది. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు జనవరి 21 నుండి 25వ తారీకు వరకు దరఖాస్తు గడువును పొడిగించిన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సముద్రాల సరిత ఒక ప్రకటనలో తెలిపారు.గత నెల 11 నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీటు కావలసిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. వచ్చేనెల ఫిబ్రవరి 22న ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించ నునట్లు తెలిపారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



**చిట్యాల ( ప్రజా జ్యోతి) జనవరి 21ః**
మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోబుధవారం మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం తో పాటు మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ వార్డు సభ్యులు తవటం నవీన్ ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబలకు అండగా ఎస్ అర్ ఆర్ ఫౌండేషన్

**చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి జనవరి 21 ప్రజాజ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబలు అనారోగ్యంతో బాధ పడుతున్న గారే లక్ష్మినర్సమ్మపీరని స్వప్న కుటుంబలను బుధవారం పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర?స్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర?స్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాము చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్ , చందు మల్లేష్, ఎండీ అక్బర్, ఎండీ యూసఫ్, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, ఐత రవి, ఐత జంపి, ఉబ్బని మధు, ఉబ్బని కిషోర్, గారే విష్ణు, గారే యకూబ్ తదితరులు పాల్గొన్నారు.



# జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోమాజీ వార్డ్ నెంబర్ ఎండీ జహంగీర్ ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర?స్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర?స్ మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాము చందర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, మండల పార్టీ ముఖ్య నాయకులు గజావెల్లి ప్రసాద్ , చందు మల్లేష్, ఎండీ అక్బర్, ఎండీ యూసఫ్, మచ్చ సత్యం, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, బండారి అశోక్, ఐత రవి, ఎండీ యకూబ్, ఐత జంపి, ఉబ్బని మధు, గారె విష్ణు, గారె యకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో పిల్లలు (విద్యార్థులు) ఉన్నతంగా ఎదగాలి

## శ్రీధర్ రెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి



జడ్పిహెచ?స్ రాయపర్తి ఆవరణ యందు ఎస్ వి బి శర్మ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జడ్పీహెచ?స్ రాయపర్తి అధ్యక్షతన మరియు శ్రీధర్ రెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి వరంగల్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3 గంటలకు స్ఫూర్తి కార్యక్రమంనిర్వహించనైనది .ఇట్టి కార్యక్రమాన్ని శ్రీధర్ రెడ్డి స్ఫూర్తి కోఆర్డినేటర్ మరియు జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి వరంగల్ మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పదార్థాలకు, సోషల్ మీడియాకు లోను కాకుండా మంచి నడవడిని, ప్రవర్తనను పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా పిల్లలు తల్లిదండ్రులకు గురువులకు పెద్దలకు మంచి పేరు తీసుకురావడానికి మంచి ప్రవర్తన కలిగి ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవితంలో చిన్నచిన్న తప్పిదాలకు ,ఆవేశానికి లోనై, కృంగిపోక ,ఆత్మహత్యలకు లోను కాకుండా, ధైర్యంతో ఎదుర్కొని, చెడు సావాసాలు చేయకుండా, పశ్చాత్తాపం చెంది మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ వి బి శర్మ సార్ , ఉప్పలయ్య ,ప్రవీణ్ రెడ్డి, రోజా రాణి,రాధా ,సురేందర్ ,శ్రీనివాస్ ,నరసింహా సంధ్యా , దేవేందర్ విక్రమ్ ,ఉమాదేవి , శోభ ,అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పరిధిలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

## -కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం





**నర్సంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి):**
నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని, కేవలం కాంగ్రెస్ పార్టీతోనే నర్సంపేట అభివృద్ధి సాధ్యమని గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి అన్నారు.నేడు నర్సంపేట పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 24వ వార్డు 27వ వార్డులకు సంబంధించిన 74 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, 24వ వార్డు 48 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం సైడ్ కాలువల నిర్మాణ పనులు, 23వ వార్డు 30వ వార్డులో 76 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డు, 28వ వార్డు మరియు 29వ వార్డుల్లో 96 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, 27వ వార్డు, 28వ 29వ, 30వ వార్డుల్లో 2 కోట్ల 19 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 29వ వార్డులో 31 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డులో 65 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 21వ వార్డు టీ ఆర్ ఎస్ కాలనీలో 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 21వ వార్డులో 30 లక్షల సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణ పనులు, వడ్డెర కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30 లక్షల నిర్మాణ పనులు, 27వ వార్డు ఇండియన్ బ్యాంకు వద్ద 35 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు,17వ వార్డులో 59 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 26వ వార్డులో 20 లక్షల సిసి రోడ్ల మరియు సైడ్ కాలువల నిర్మాణ పనులు,10వ వార్డు వరంగల్ రోడ్డు లారీ ఆఫీస్ వద్ద 70 లక్షల అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మాదన్నపేట రోడ్డులోని స్మశాన వాటికలో 1కోటి 74 లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులను, వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో 2 కోట్ల 50లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, నేడు దాదాపు 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు సైడ్ కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని అదేవిధంగా శంకుస్థాపనలు చేసుకొని పూర్తయిన రోడ్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు, నర్సంపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడమే తన లక్ష్యమని, నర్సంపేటను అభివృద్ధి చేయాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 21,** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంద శ్రీకాంత్ ల ఆదేశాల మేరకు బుధవారం చిట్యాల కాంగ్రెస్ గ్రామ కమిటీని మండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కట్కూరి సుమన్ ఉపాధ్యక్షులు గడ్డం సాయి నితిన్ పెద్దవైన శ్రీధర్ కేత్రి అశోక్ కటుకూరి రాజు ఈర్ల రాజు పుల్ల శ్రీకాంత్ సాద విజయ్ హట్కూరి నవీన్ కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్ రాజ్ కుమార్ రమణ సాయి లు ఎన్నికయ్యారు. అనంతరం మండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి ప్రజాప్రతినిధులను గెలిపించడంలో ముఖ్య భూమిక పోషిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్ టౌన్ ఉపాధ్యక్షులు ఎలగొండ చిరంజీవి సరిగొమ్ముల సదయ్య కట్ల మహేష్ గుండె దినేష్ జంగా శ్రీధర్ మాటూరి లవన్ అజయ్ లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ

**చిట్యాల( ప్రజా జ్యోతి) జనవరి 21:**
మండల కేంద్రంలోని రామ్ నగర్ కు చెందిన గుర్రపు రామస్వామి గత కొన్ని రోజుల క్రితం మరణించగా



బు ం ద,ˇ వా ంˇ ం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబాన్ని ప రా మ ర్శిం చి ఓదార్పునందించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ మాజీ సర్పంచ్ జిల్లా నాయకుడు చిలుకల రాయకొమురు మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత తిరుపతి గౌడ్ కట్కూరి పద్మ నరేందర్ దబ్బట అనిల్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి రవీందర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ వార్డు మెంబర్లు అల్లం రాజు మౌనిక శనిగరపు మొగిలి చిలకల సదానందం గుర్రపు నరసయ్య సరిగమల సది రవీందర్ గుర్రపు అశోక్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మంగపేట. జనవరి 21 ప్రజాజ్యోతి:**
రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ. కొత్తగూడెంకు చెందిన పానెం ప్రకాశ్ (28)అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని



చుంచుపల్లి శివారులో ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పానెం ప్రకాశ్ టీ. కొత్తగూడెం నుంచి వాజేడు మండలం జగన్నాధపురంలో ఉన్న తన అత్తగారింటికి వెళ్తున్న క్రమంలో అదే సమయంలో వెంకటాపురం మండలం వీరభద్రవరానికి చెందిన ముగ్గురు మిత్రులు పినపాక మండలం బయ్యారంలో తమ బంధువుల ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ కు వెళ్తుండగా రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ప్రకాశ్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన మరో ముగ్గురిని స్థానికులు 108 అంబులెన్స్కు సమాచారం అందించి, చికిత్స నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల చూపు బీజేపీ వైపు - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నర్సంపేట నియోజకవర్గ రాడ్ బెండింగ్ సంఘం అధ్యక్షుడు కట్యాల రవి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బీజేపీలోకి చేరిన 40 కుటుంబాలు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతు బి.ఆర్.ఎస్ 10 సంవత్సరాల పాలనలో దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, ఇంటికి ఒక ఉద్యోగం ఎక్కడికి పోయినాయి బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదని మీము ప్రజా పాలన అందిస్తామని 6 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నాడు పథకాల అమలులో విఫలమై మరియు ఇచ్చిన మాటలను గాలికి వదిలేసి మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నాయి అని ఉన్న రోడ్ల మీద రోడ్లు పోసి రోడ్లు లేని దగ్గర గాలికి వదిలేసి పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, పొదిల్ల రామచందర్, యువ మోర్చ జిల్లా జనరల్ సెక్రటరీ అచ్చ దయాకర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, బొంతరబోయిన రమేష్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, మరియు జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామస్థాయిలో నిర్వాహణు**

**గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి**

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం లోని స్థానిక జెడ్ పి హెచ్ ఎస్ రాయపర్తి పాఠశాల నందు బుధవారం గ్రామ ప్రథమ పౌరురాలు స్థానిక సర్పంచ్ సహేంద్ర బిక్షపతి అధ్యక్షతన గ్రామస్థాయి సీఎం క్రీడా పోటీలు నిర్వహించ నైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గారే సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ యువకులు, యువతులు క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శారీరకంగా మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మన గ్రామ క్రీడాకారులు ,మండల స్థాయి, జిల్లా స్థాయి ,రాష్ట్రస్థాయిలో కూడా అన్ని క్రీడా పోటీల్లో విజేతలు కావాలని ఆకాంక్షించారు. .తదుపరి కొమ్ము శ్రీనివాస్ ఫిజికల్ డైరెక్టర్ రాయపర్తి మాట్లాడుతూ క్రీడలు మానసిక, నైతిక, నాయకత్వ లక్షణాలను, పెంపొందించడానికి ప్రతి ఒక్కరికి క్రీడలు అవసరమని తెలిపి, సీఎం కప్ క్రీడా పోటీల మార్గదర్శకాలను తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి , పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శర్మ , బహుమతుల దాత గారే బిక్షపతి , ఉప సర్పంచ్ మచ్చ రమేష్ , మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ ,కారోబార్ కారు పోతుల రామచంద్రయ్య , మరియు క్రీడాకారులు, క్రీడాభిమానులు విద్యార్థులు ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సత్ప్రవర్తనతో చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకునీ రావాలి

**తాసిల్దార్ శ్రీనివాస్**

**రాయ పర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ బుధవారం స్ఫూర్తి కార్యాక్రమము నిర్వ. ఈ కార్యక్రమం లొ స్థానిక తహసీల్దార్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాలుగోన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించి పాఠశాలకు మరియు కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలుగోన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**శ్రీకాంత్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్స్**

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**



విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారముస్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ కొత్తూరు పాఠశాల ప్రాంగణంలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి కార్యక్రమానికి విచ్చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్స్ శ్రీకాంత్ రెడ్డి మరియు అసిస్టెంట్ డైరెక్టర్ స్పో వెంకటేశ్వర్లు ఎంతో స్ఫూర్తివంతంగా విద్యార్థులకు ప్రేరణను కలిగించారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే బాబురావు మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు కారోబార్ పాల్గొన్నారూ.

# ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

**- తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**



**వెంకటాపురం జనవరి 21 (ప్రజాజ్యోతి)** :ఎదురెదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో మరికాల గ్రామానికి చెందిన వ్యక్తి తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మరణించడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరిగాల గ్రామానికి చెందిన పానుగంటి వెంకటేశ్వర్లు(52)అదే గ్రామానికి చెందిన తన బంధువు కందాల చందు(24) అనే వ్యక్తి హీరో గ్లామర్ మోటార్ సైకిల్ పై మంగళవారం రాత్రి ఇంట్లో కిరాణా సరుకులు కొనడానికి వెంకటాపురం మండల కేంద్రానికి వచ్చి సరుకులు తీసుకు వెళ్తున్న క్రమంలో వెంకటాపురం దాటిన తర్వాత రంగరాజపురం కాలనీ శివారులో విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోకి వెళ్లేసరికి చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన కరటం కమల్ రామ్ అనే వ్యక్తి మరికాల వైపునుండి బైకును అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి మృతుడు ప్రయాణిస్తున్న బైకును ఢీకొనడంతో కందాల చందు కాలు విరగడంతోపాటు ముతుడైన పానుగంటి వెంకటేశ్వర్లు తలకు,నుదుటిమీద,కుడి కాలుకు బలమైన గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మృతని కుటుంబీకులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హుటా హుటిన ప్రథమ చికిత్స నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం ములుగు హాస్పటల్ కి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ పానుగంటి వెంకటేశ్వర్లు మరణించడం జరిగింది.మృతుని భార్య పానుగంటి నాగమణి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ రాయపర్తిని సందర్శించిన జిల్లా స్థాయి ప్యానల్ టీం

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రము లోని జడ్పీహెచ?స్ పాఠశాలను బుధవారం జిల్లా స్థాయి పానల్ టీం సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాలల్లో గల మౌలిక వసతులు, పర్నిచర్, తరగతి గదులు, ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలు ,విద్యార్థుల ఎస? ఎఫ్ ఏ పరీక్షల పత్రాలను , గ్రేడులను మరియు బేస్ లైన్ టెస్ట్, మిడ్లైన్ టెస్ట్ ఫలితాలను, లైబ్రరీ నిర్వహణ , సైన్స్ ల్యాబ్,పాఠశాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, టాయిలెట్స్, క్రీడా మైదానం,తదితర వాటి గురించి పరిశీలించనైనది. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి చెందినారు. ఇట్టి ప్యానల్ టీంలో జి లింగారెడ్డి పానెల్ టీం నోడల్ ఆఫీసర్, తెలుగు విభాగమునుండి డాక్టర్ మదత భాస్కర్, హిందీ విభాగం నుండి రాజు ,ఇంగ్లీష్ విభాగం నుండి శ్రీనివాస్,గణిత విభాగం నుండి ఆనంద్ మోహన్, భౌతిక శాస్త్ర విభాగం నుండి సంతోష్ , జీవశాస్త్ర విభాగం నుండి నాగార్జున, సాంఘిక శాస్త్రం విభాగం నుండి శ్రీ సిహెచ్ సంపత్, తదితరులు విచ్చేసినారు. వాళ్లు ఉదయం ప్రార్థన సమయమునకు విచ్చేసి సాయంత్రం 4. 15 నిమిషాల వరకు క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్ వి బి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించ నైనది. పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పలయ్య ప్రవీణ్ రెడ్డి , రోజా రాణి ,రాధా మేడం,సురేందరు,శ్రీనివాస్,నరసింహ,సంధ్యా,పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## బోర్ మోటర్ ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనికేశవపురం,మరియు జేతురాం తండా గ్రామాలలో ప్రజలకు వేసవిలో త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు ఎం పీ నిధులతో మంజూరైన బోర్ మోటర్ ను టెంకాయ కొట్టి ప్రారంభించినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి.వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆశీర్వాదం మేరకు, గ్రామాలలో ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కోకుండా ముందస్తుగానే బోరు మోటర్ ప్రారంభించడం జరిగిందని తెలిపారుద.ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు,జేతురాం తండా గ్రామ సర్పంచ్ గూగులోత్ స్వప్న విజయ్ నాయక్, కేశవపురం గ్రామ సర్పంచ్ గుజే సుధాకర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్, జేతురం తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరు



నాయక్,జేతురం తండా ఉపసర్పంచ్ రవి నాయక్, మైలారం గ్రామ ఉపసర్పంచ్ లేతకుల రత్నాకర్ రెడ్డి రాయపర్తి గ్రామ ఉపసర్పంచ్ మచ్చా రమేష్,మండల నాయకులు ఎండీ ఉస్మాన్,లకావత్ భాస్కర్,గుగులోతు యాకుబ్,పీరాని ప్రవీణ్, నరేందర్ కేశవపురం గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుములరాజశేఖర్,సంతోష్,యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన ర్యాలీ

**నర్సంపేట జనవరి 21(ప్రజా జ్యోతి)ః**
నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు.18వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో భారీగా తరలిన 18వ వార్డు ప్రజలు.ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు,420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట అంబేత్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ప్రచార కార్యదర్శి దంచనాదుల సతీష్, మైనార్టీ నాయకులు ఎండి జమాలుద్దీన్,పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్నం మధుసూదన్,బిఆర?స్ పార్టీ నాయకులు గోలి



కుమారస్వామి, దంచనాదుల రాజు,కందకట్ల సతీష్ రాములు,ఎల్లబోయిన రాజు,గుటోజు ప్రవీణ్ ,దంచనాధుల సురేష్, జాటోత్ రమేష్ ,బొల్లు చంద్రం,గాండ్ల నవదీప్,మానుక గణేష్ ,18వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు దూరం భవితకు బంగారు బాట

## లక్ష్యాలను ఎంచుకుని చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక

**రాయపర్తి జనవరి 21 ప్రజా జ్యోతిః**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలోనిసాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాలలో బుధవారం స్ఫూర్తి కార్యక్రమమునిర్వహించబడిందిఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సరిత అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక పాల్గొనీ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి బారినపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు గంజాయి వంటి పదార్థాల ద్వారా మెదడు క్షీణిస్తుందని, దీంతోపాటు విద్య అభ్యసనకు అవరోధంగా మారుతుంది అన్నారు. వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు.చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం అందించారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం విద్యార్థుల విజయానికి పునాది అవుతుందని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ ఎస్.సరిత మాట్లాడుతూ,



విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించే విధంగా పాఠశాల/కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా, అవసరమైన విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన దుప్పట్లను (బ్లాంకెట్లు) ముఖ్య అతిథి ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక, ప్రిన్సిపల్ సరిత విద్యార్థులకు అందజేశారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ డే

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 21,**
బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం ఈనెల 23న మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందిన పూర్వ




విద్యార్థులను సత్కారం ఏర్పాటు చేస్తామని అన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు కల్పించిన వసతుల గురించి విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల గురించి చర్చించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

## అధికారులు సమన్వయము తో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 26 న



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుకు సంబందించిన ఏర్పాట్లు ఘనంగా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల నిర్వహణ మీద అన్ని శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని వేడుకలు జరిగే ధర్మకంచ లోని మిని స్టేడియంలో ఆర్ అండ్ బి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబందించిన వివరాలను ప్రసంగం రూపంలో రూపొందించాలన్నారు. దేశభక్తి పాటల మీద ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు,స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. జిల్లాలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో గోపిరాం, జడ్పీ సీఈఓ మాధురి షా, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పాత 6వ వార్డు ప్రస్తుత 22వ వార్డు లో అద్వాన పరిస్థితి - రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి)ః** నర్సంపేట మున్సిపాలిటీలోని పాత 6వ వార్డు ప్రస్తుత 22వ వార్డు లో అద్వాన పరిస్థితిలో ఉన్న సైడ్ కాలువలు మరియు సి.సి రోడ్లను పరిశీలించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. నిను అభివృధి చేసిన అంటే నిను అభివృద్ధి చేసిన అని చెప్పుకుంటున్న మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రస్తుత శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి మీరు చేసిన వందల కోట్ల అభివృధి ఎక్కడ, అభివృధి చేస్తున్నాం అని చెప్పుకుంటూ ఉన్నా సి.సి రోడ్లను తోలగించి మళ్ళీ పోయడం ఎవరి లాభం కోసం,అసలు సీ.సి రోడ్లు లేని వాడలు మీకు కనిపించడం లేదా ఇప్పటికైనా అధికారులు మరియు ప్రభుత్వం కళ్ళు తెరిచి అభివృధి సక్రమంగా జరిగే లాగా చూడాలని ప్రజల తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# గర్భిణులు, చిన్నారులు పోషకాహార నియమాలు పాటించాలి

## సర్పంచ్ భూక్యా భాస్కర్ పిలుపు-నందిగామలో బాలామృతం, దుస్తుల పంపిణీ



**నల్లబెల్లి, జనవరి 21( ప్రజా జ్యోతి):** గర్భిణీ స్త్రీలు చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండాలంటే సమతుల్య పోషకాహారం తీసుకోవడం అనివార్యమని నందిగామ సర్పంచ్ భూక్యా భాస్కర్ అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని నందిగామ గ్రామం, సెంటర్ నంబర్-2 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం, చిన్నారులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు బాలామృతం, గుడ్లు, పాలు అందజేశారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ. గర్భిణులు ఒకే రకమైన ఆహారం తీసుకోకుండా, ఆహారంలో వైవిధ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. కెలరీలు మితిమీరకుండా జాగ్రత్త వహిస్తూ, పోషకాలు నిండిన ఆహార నియమాలను పాటించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న ఆహార నాణ్యతను, పంపిణీ విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు.మహిళా సమైక్య అధ్యక్షురాలు మమత మాట్లాడుతూ. శిశువులకు రెండేళ్ల వయస్సు వరకు తల్లి పాలు తప్పనిసరిగా పట్టించాలని కోరారు. నిత్యం ఆహారంలో ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలని, శుభ్రమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని హితవు పలికారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్దిరాజు రాజు మాట్లాడుతూ. గర్భిణులు అధికంగా నీరు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆయా కలమ్మ, గర్భిణులు, బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్ష




**చెన్నారావుపేట జనవరి 21 (ప్రజా జ్యోతి):** పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభా పాట పరీక్షను మండల స్థాయిలో ఎంఆర్సి చెన్నారావుపేట యందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బైర సరళ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఇలాంటి టాలెంట్ టెస్టులను ఉపయోగించుకొని రాబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించడానికి ఉపయోగించుకోవాలని అన్నారు.. చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మానుపాటి పాపమ్మ మాట్లాడుతూ వరంగల్ జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం వారు నిర్వహిస్తున్నటువంటి ఈ ప్రతిభాపాటవాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నా యని అన్నారు.ప్రభుత్వ జిల్లా పరిషత్,ఆదర్శ, కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షను ఇంగ్లీషు, తెలుగు మీడియాలలో నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల వరకు ఈ పరీక్షను నిర్వహించి, మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభా కనబరిచిన విద్యార్థులను మీడియం వారిగా ఎంపిక చేసి జిల్లాస్థాయి పరీక్షకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తేజవత్ జయ మరియు వరంగల్ జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి, మండల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సురేష్,అశోక్,రామకృష్ణ,నాగమణి,ఇంద్రకరణాకర్ రెడ్డి, మధుకర్, మహమ్మద్ యాకుబ్, యశోద మరియు ఎంఆర్సి సిబ్బంది అశోక్,స్వప్న,సంపత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాకు ఎంపికైన విద్యార్థుల వివరాలు. బి.వినయ్ కుమార్ హైస్కూల్ లింగాపురం.బి.మయూరి హైస్కూల్ లింగాపురం ఎస్.రష్మిత కేజీబీవి చెన్నరావుపేట.పి.ఐశ్వర్య సోషల్ వెల్ఫేర్ పాఠశాల జి.కావ్య సోషల్ వెల్ఫేర్ పాఠశాల ఎం.అఖిల మోడల్ స్కూల్ అమీనాబాద్. ఈ విద్యార్థులు జిల్లా స్థాయి కి ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారిణి బైర సరళ తెలిపారు.

# ఘనంగా భక్త మార్కొండేయ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల జనవరి 21 ప్రజాజ్యోతి న్యూస్ :** భక్త మార్కండేయ జన్మదినం పురస్కరించుకొని టేకుమట్ల మండల కేంద్రంలో పద్మశాలి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు.మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం రాజు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు సంపత్ పాల్గొన్నారు. అనంతరం భక్త మార్కొండేయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నూతన క్యాలెండర్ ఆవిష్కరించినారు. వారు మాట్లాడుతూమార్కొండేయ 16 సంవత్సరాల చిరు ప్రాయంలోనే యమున్ని జయించి పరమ శివుని ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గుణుడు మార్కొండేయుడు ఆయన వారసులం మనం.ఈ ప్రపంచంలో ఏ సామాజిక వర్గానికి కూడ సంఘం లేని రోజుల్లో 100 సంవత్సరాల పూర్వం మన అఖిల భారత పద్మశాలి సంఘం గా ఏర్పరచుకున్న ఘనత మనది మన మందరం సంఘటితమై ముందుకు పోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు కోమాకుల చిరంజీవి,చేనేత శతరంజి నవారు సంఘం అధ్యక్షులు మాచెర్ల మహేందర్, పోలు రమేష్,దూడం రాములు,వంగ నరేష్, మచ్చగిరి సారయ్య, రాజేష్,ఎనగంటి రాజేందర్,బండి మహేందర్,రాజనర్సు, మహేష్,బిక్షపతి, రమేష్,హనుమంతు, నరసింహరాములు, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**సంగెం,జనవరి21(ప్రజాజ్యోతి):** పద్మశాలి కులదైవమైన శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని పద్మశాలి కమిటీ హాల్లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధికార ప్రతినిధి కందగట్ల నరహరి ఆధ్వర్యంలో కుల పెద్దమనిషి ఇప్పకాయల మనోహర్ తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిట్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులు ఇప్పకాయల రమేష్ బాబు,ఇప్పకాయల విజయ ప్రకాష్,కందగట్ల సంపత్,బిట్ల రామకృష్ణ,లక్ష్మణ్ శ్రీనివాస్ తిరుపతి వేణు రామ్మూర్తి పులిపాటి మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర పోస్టర్ ఆవిష్కరణ

**మాదకద్రవ్యాల నిరోధంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఈనెల 28 వ తేదీ నుండి 31 వరకు ములుగు జిల్లాలో జరిగే మేడారం జాతరకి సంబందించిన పోస్టర్ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం ఆవిష్కరించారు. అనంతరం రోడ్ భద్రత, డ్రగ్స్ నిరోధకం మీద సమీక్ష సమావేశం జరిగిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్? పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పైన అధికారులతో, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు, యువత కి అవగాహన కల్పించాలన్నారు. నిరంతరం తనిఖీలు చేస్తు మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధకం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. డ్రగ్స్? అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేస్తే రివార్డు అందిస్తామన్నారు. రోడ్ భద్రత నియమాలు, ప్రమాదలను అరికట్టడం అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే నియమాలను, జాగ్రత్తలను అందరూ పాటించాలాన్నారు. ఇందులో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం వంటి వాటిని, డ్రైవర్లు, ప్రయాణీకులు, పాదచారులందరి బాధ్యత అని దీని ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. 1033 ఎమర్జెన్సీ, ప్రమాద హెచ్చరిక బోర్డు లు పెట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలనీ, ఎన్. హెచ్ మీద లైటింగ్ ఇంకా ఇంప్రూవ్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపి రాం, జెడ్పి సీఈవో మాధురి షా, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# కేవైసీ నిర్వహణలో జ్యోతిగ్యాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డు




**నల్లబెల్లి, జనవరి 21(ప్రజాజ్యోతి):** ?వినియోగదారుల సేవలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని జ్యోతి గ్యాస్ ఏజెన్సీ రాష్ట్రస్థాయిలో మెరిసింది. గ్యాస్ కనెక్షన్ల బయోమెట్రిక్ ఆధార్ అథెంటికేషన్ ఈ కేవైసీ ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, వేగంగా పూర్తి చేసినందుకు గాను ఈ ఏజెన్సీకి రాష్ట్రస్థాయిలో రెండవ ఉత్తమ గ్యాస్ ఏజెన్సీ పురస్కారం లభించింది.పారదర్శకతే పునాదిగా.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్యాస్ వినియోగదారులందరికీ ఈ-కేవైసీ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో జ్యోతి గ్యాస్ ఏజెన్సీ ప్రత్యేక చొరవ చూపింది. సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా క్షేత్రస్థాయిలో బయోమెట్రిక్ నమోదును విజయవంతంగా నిర్వహించింది. పారదర్శకమైన సేవలు అందించడంలో ప్రదర్శించిన నిబద్ధతకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది.నల్లబెల్లి వంటి గ్రామీణ ప్రాంతంలోని ఒక ఏజెన్సీ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది మండల గర్వకారణమని కొనియాడుతున్నారు. నిరంతరం అందుబాటులో ఉంటూ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే ఈ విజయానికి కారణమని అధికారులు పేర్కొన్నారు.

# పి.ఎం.శ్రీ జడ్పీహెచ్ఎస్ కాళేశ్వరంలో క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం



**కాళేశ్వరం, జనవరి 21:(ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంకాళేశ్వరం గ్రామం లోని పి.ఎం.శ్రీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ శ్రీ వన్నెపు రెడ్డి మోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈకార్యక్రమంపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాసిరి అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని, సీఎం కప్ పోటీలు గ్రామీణ విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసే మంచి అవకాశమని అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి భాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు వన్నెపురెడ్డి విజయ, రేవల్లి మమత, పానెం సంతోష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ క్లస్టర్ స్థాయి పోటీలు ఉత్సాహంగా, క్రీడాస్ఫూర్తితో కొనసాగాయి.ఇట్టి క్రీడలను క్లస్టర్ ఇంచార్జీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జంగపెల్లి సమ్మయ్య నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను మండలస్థాయికి సెలెక్ట్ చేయడం జరిగింది



# పదవి విరమణ అభినందన సన్మాన మహోత్సవం

**జిల్లా మండల వివిధ సంఘాల బాధ్యులు ఘన సన్మానం**



**చెన్నారావుపేట జనవరి 21 ( ప్రజా జ్యోతి ) :** పదవి విరమణ అభినందన సన్మాన మహోత్సవం తేదీ 21 జనవరి 2026 రోజున జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల జల్లిలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్ టీచర్ పుల్లూరి జగన్మోహన్‌పదవీ విరమణ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశమునకు పాఠశాల హెడ్మాస్టర్ మరియు మండల విద్యాశాఖ అధికారి బి సరళ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుల్లూరి జగన్మోహన్ ని ఘనంగా సన్మానించి, ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన వారు యొక్క సేవలను గూర్చి వివరించడం జరిగింది. మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. 2011వ సంవత్సరం నుండి ఇప్పటివరకు 14 సంవత్సరాలుగా జల్లి పాఠశాలలో మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ మరియు అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద విద్యార్థులకు అండగా ఉంటూ వారి కృషికి నిత్యం అభివృద్ధికి పాటుపడుతూ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా, మండల వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు సరిత అశోక్ శైలజ బిక్షపతి అనిత పద్మావతి రాము లు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో మండమెలిగిన భక్తి దీపాలు

**అంగరంగ వైభవంగా మండమెలిగే కార్యక్రమశీ**



**ఏటూర్ నాగారం జనవరి 21(ప్రజా జ్యోతి :**ములుగు జిల్లా మేడారం వనంలో జరుగుతున్న ప్రపంచ ప్రసిద్ధ సమ్మక్క--సారలమ్మ జాతరలో భాగంగా నిర్వహించిన మండమెలిగే కార్యక్రమం పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ద బోయిన జగ్గారావు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. జాతరకు తరలివచ్చిన లక్షలాది భక్తులతో మేడారం ప్రాంతం భక్తి దీపాల కాంతులతో వెలిగిపోయింది.సంప్రదాయ పద్ధతుల్లో ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు, భక్తులు నూనె దీపాలు వెలిగిస్తూ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండమెలిగే సమయంలో సమ్మక్క--సారలమ్మలను తలచుకుంటూ భక్తులు తమ కుటుంబ సౌఖ్యాలు, పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి నినాదాలతో మార్మోగగా, వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. భక్తుల సౌకర్యార్థం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.మేడారం జాతరలో మండమెలిగే కార్యక్రమం గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలకు సజీవ సాక్ష్యంగా నిలిచింది.

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

**బాధితునికి రూ. 27 వేల చెక్కు పంపిణీ**

**నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిలి మోహన్**



**నల్లబెల్లి, జనవరి 21( ప్రజా జ్యోతి):** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని నందిగామ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిలీ మోహన్ అన్నారు. నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన కొల్లూరు అశోక్ అనారోగ్య కారణాలతో చికిత్స పొందగా, ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 27,000 విలువైన సహాయనిధి చెక్కును బుధవారం బాధితుడికి అందజేశారు.ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ.నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాజులపాటి రవి, దూడల రమేష్, వైనాల పవన్, గూగులోత్ రషీద్ నాయక్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక

**ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్దు**



**చెన్నారావుపేట జనవరి 21 (ప్రజా జ్యోతి):** విద్యార్థి సిద్దు, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను అభినందించిన హెచం మరియు ఉపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ సెలక్షన్స్ లో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్దు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనారని హెచం తేజావత్ జయ తెలిపారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు నిజామాబాద్ లో జనవరి 22 నుండి 24 వరకు నిర్వహించడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి సిద్దు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను హెచ?o జయ తో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్, చింతకింది ఇందిర అభినందించారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు : ఎస్సై పరమేశ్వర్

**శాయంపేట జనవరి 21 ప్రజా జ్యోతి :**
వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని స్థానిక ఎస్సై జక్కుల పరమేశ్వర్ అన్నారు. బుధవారం శాయంపేటలో ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరికి తెలియాల్సి ఉందన్నారు. రోడ్డు రవాణా భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్ వీలర్ వెహికల్ నడిపేటప్పుడు సీట్ బెల్టు ధరించాలన్నారు. రాష్ డ్రైవింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడం నేరం అన్నారు. వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు. ప్రజలు పోలీసులకు



సహకరించాలని ప్రజలను కాపాడుకోవడమే పోలీస్ బాధ్యత అని గుర్తుకు చేశారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై సమీక్షా సమావేశం

## అన్ని శాఖలు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలి కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ, జనవరి 21(ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 14 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్?రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, నగరపాలక సంస్థ కమిషనర్ చాహాట్ బజ్?పాయ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రాముల సునీత, ఏసీపీ నరసింహారావు, హనుమకొండ సీఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్ అండ్ బి, మున్సిపల్, విద్యుత్, ఫిషరీస్, ఆర్టీసీ, కేంద్ర పురావస్తు శాఖ, దేవాదాయ శాఖ, ఫైర్ డిపార్ట్?మెంట్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. అమృత టాకీస్ నుంచి వేయి స్తంభాల గుడి వరకు, అలంకార్ టాకీస్ నుంచి వేయి స్తంభాల గుడి వరకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, రుద్రాభిషేకం లైన్, ధర్మ దర్శనం లైన్?లను వేరువేరుగా నిర్వహించాలని ఆదేశించారు. శివరాత్రి జాగరణలో పాల్గొనే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం మహాశివరాత్రి కావడంతో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న కలెక్టర్, ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు భారీ ఎత్తున విద్యుత్ అలంకరణ చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. నగరపాలక సంస్థ ద్వారా టాయిలెట్లు, పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని, సాంస్కృతిక శాఖ ద్వారా భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దేవాదాయ శాఖ ద్వారా చలువ పందిళ్లు, కళ్యాణోత్సవ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్?రెడ్డి మాట్లాడుతూ, ఐదు రోజులపాటు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళా భక్తుల నియంత్రణకు మహిళా పోలీసులను నియమించాలని సూచించారు. భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మెట్టు రామలింగేశ్వర దేవాలయం, మెట్టుగుట్ట సిద్ధేశ్వర దేవాలయాల్లో కూడా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. దేవాలయ ముందు పూజా సామగ్రి, టెంకాయల విక్రయాలను అనుమతించబోమని, అవసరమైతే దేవాదాయ శాఖ ద్వారా టెండర్లు నిర్వ హించవచ్చని దేవాలయ కార్యనిర్వహణ అధికారి డి. అనిల్ కుమార్ విజ్ఞప్తి మేరకు తెలిపారు.ఈ సమావేశంలో దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మెట్టు రామలింగేశ్వర దేవస్థానం అర్చకులు అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన సిబ్బంది

**పరకాల, జనవరి 21, (ప్రజా జ్యోతి):**
పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రవిందర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా



ఆయనకు పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపిడిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకురాలు శైలశ్రీ, ఏఈఓ శ్రీలత, ఈసీ రజనీకాంత్, టైపిస్ట్ మసూద్ అలీ, జూనియర్ సహాయకులు ప్రియాంక, శ్రీలక్ష్మి, కార్యాలయ సహాయకులు వరుణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన జిల్లా నోడల్ ఆఫీసర్స్



**శాయంపేట జనవరి 21 ప్రజా జ్యోతి :**
మండలంలోని మాందారి పేట గ్రామంలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలను జిల్లా పర్యవేక్షణలో భాగంగా నోడల్ ఆఫీసర్ నరేంద్రనాయక్ శివప్రసాద్, శ్రీనివాసు, ఎంఈఓ బిక్షపతి బుధవారం పాఠశాలను పర్యవేక్షించారు. ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ఉపాధ్యాయులు రోహిణి తో సమావేశమై విద్య విషయాలపై రిజిస్టర్ లను పరిశీలించారు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ మరింతగా మెరుగుపడేందుకు తగు సూచనలు చేశారు. పిల్లల కనీస సామర్థ్యాలు పెంపొందించాలని టీచర్ హ్యాండ్ బుక్, టెక్స్ట్ బుక్, వర్క్ బుక్ మధ్య అలైన్మెంట్ ఉండేలా చూడాలని సూచనలు చేశారు.

# నిరుద్యోగ కళాకారులకు వెంటనే ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలి

**- ఉద్యమ కళాకారిణి పిట్ట భవాని**

**హసన్‌పర్తి,జనవరి-21(ప్రజాజ్యోతి):**
హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుదీక్షలో హనుమకొండ జిల్లా హసన్?పర్తి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉద్యమ కళాకారిణి పిట్ట భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం 550 మంది కళాకారులకు సాంస్కృతిక సారథి ద్వారా ఉద్యోగాలు కల్పించడం అభినందనీయమన్నారు. అయితే ఇంకా ఎంతోమంది నిరుద్యోగ కళాకారులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన అర్హులైన కళాకారులకు ప్రభుత్వం తక్షణమే ఉద్యోగాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిరుద్యోగ కళాకారులు బుల్లెట్ ఎంకన్న, లలిత, పాలాటి రాజు, అంకుసు రాజు, కమలాకర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



# డీసీఎం ఓనర్ అధ్యక్షునిగా బల్సుగూరి ఐలయ్య ఎన్నిక

**పరకాల జనవరి 21 ప్రజా జ్యోతి :** పరకాల డీసీఎం ఓనర్స్ అధ్యక్షునిగా బల్సుగూరి ఐలయ్య, ఉపాధ్యక్షుడిగా కంచం నాగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డీసీఎం ఓనర్స్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ నా ఎన్నిక కు సహకరించిన ఓనర్స్ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. డ్రైవర్లకు ఓనర్లకు ఎలాంటి సమస్య వచ్చినా కూడా మీ ముందుండి ఆ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్ర సదానందం, క్యాషియర్ సురేష్, గౌరవ అధ్యక్షులు తౌడు శీను, మేకల ఎంకన్న, కక్కర్ల నాగరాజు, ఓనర్స్ బిక్షపతి, శ్రీను,దేవేందర్,రామ్మూర్తి,శ్రీను, రవీందర్, సదానందం,శ్రీనివాస్,పాషా అజయ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్వల, భవిత మీది - భరోసా మాది

**-ప్రతీ మహిళ, ఆడపిల్ల ఉజ్వల ముగా -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 21 ( ప్రజాజ్యోతి) :** మహిళలు, పిల్లలకు వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వలభవిత మీది -- భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉజ్వల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిదులు గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మహిళలు, పిల్లల హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఫ్లాగ్?షిప్ ప్రోగ్రాం ని ప్రతి బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మహిళా, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో పోలీస్ శాఖ, విద్యాశాఖ, వైద్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఉజ్వల కార్యక్రమం ద్వారా ఐదు శాఖల సమన్వయంతో కృషి చేయన్నుట్లు తెలిపారు. సమస్యలని తెలుసుకొని డిపార్ట్మెంట్స్ వారు కోఆర్డినేషన్ చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. పోలీస్, ఆరోగ్య, విద్యాశాఖ, ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్, గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులు వీరితో పాటు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, పంచాయతీ సెక్రటరీ, ఆశా, ఏఎన?ం, అంగన్వాడి టీచర్స్ ఇలా అందరిని భాగస్వామ్యం చేసి, ఉజ్వల టీం అనే పేరు తో శారీరక, మానసిక, గృహ హింస, విద్య పరంగా ఇలా ప్రతీ అంశంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని సాల్వ్ చేసేందుకు తీసుకోవాలిసిన చర్యలను చేపడడతారన్నారు. ఆడపిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమ




ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన?ంల సమన్వయంతో హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలకు అవసరమైన పోషకాహార కిట్లు అందించాలని సూచించారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోన్ కాల్స్?కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని సూచించారు. ఆన్?లైన్ మోసాలు ఎదురైతే వెంటనే 1930 నంబర్?కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. చివర గా జిల్లా కలెక్టర్, డీసీపీ విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వర్ధన్నపేట డివిజన్, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ వెంకన్న, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ అధికారి, కోదండరాములు, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిహెచడబ్ల్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన?ంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ సార్ పదవి విరమణ కార్యక్రమం నిర్వహించిన పూర్వ విద్యార్థులు

**చెన్నారావుపేట జనవరి 21 ( ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామం కి చెందిన జడ్పీ ఎస?స్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జగన్ సార్ పదవి విరమణ పొందడం జరిగినది ఇట్టి కార్యక్రమాన్ని చాలామంది పూర్వ విద్యార్థులు పాల్గొని వారి యొక్క అనుభవాలు సార్ తో ఉండబడిన గుర్తులను జ్ఞాపకం చేసుకుంటూ ఎంతో బాధ ఉదయంతో సార్కు వీడ్కోలు పలకడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో 2011 నుంచి 2025 వరకు అన్ని పదవ తరగతి సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు జగన్ సార్ ఓన్లీ పాఠశాల లో పాటలు బోధించడం కాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలు మీద అవగాహన కల్పిస్తూ ఎందరో దాతల నుంచి విరాళాలు సేకరిస్తూ కళాశాలకు కావలసిన కంప్యూటర్లు మరియు ఇతర సామాగ్రిని కూడా సమకూర్చినాడు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు పుస్తకాలు పేద విద్యార్థులకు దుస్తులను కూడా సమకూర్చిన సందర్భాలు ఇలా ఎన్నో రకాలుగా పాఠశాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ విద్యార్థుల



కోసం కూడా శ్రమిస్తూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అవసరానికి అనుగుణంగా సహాయం చేస్తూ వాళ్ళ మనుషులను గెలుచుకున్నాడని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గుర్తుచేసుకొని సభలో కొనియాడా జరిగినది. అంతేగాకుండా సారు తన పదవి విరమణ తర్వాత కూడా మా గ్రామానికి చెందిన పాఠశాలను ఇంకా ఎందరో దాతల సహాయంతోనే ఇంకా అభివృద్ధి చేయాలని వారు కోరుచున్నారు.

## వర్ధన్నపేట టౌన్ లో ఓపెన్ జిమ్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు

**వర్ధన్నపేట జనవరి 21, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్?కు ఎమ్మెల్యే, కె.ఆర్. నాగరాజు బుధవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజలు ముఖ్యంగా యువత శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని



అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఓపెన్ జిమ్?లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆయన

కాపాడుకోవాలంటే ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరి అని అన్నారు.సామాన్య ప్రజలకు కూడా వ్యాయామ సౌకర్యాలు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పురపాలక అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే శిలాఫలకాల ఏర్పాటు

**మధుసూదన్ గోధుమల**



**వర్ధన్నపేట, జనవరి 21, ప్రజా జ్యోతి.** వర్దన్నపేట మండల కేంద్రంలో బిఆరస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పట్టణ అధ్యక్షులు గోధుముల మధుసూదన్ మాట్లాడుతూ, 2023లో అధికారంలో ఉన్న బిఆర?స్ ప్రభుత్వం వర్ధన్నపేట 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా మార్చాలని జీవో నెంబర్ 445 ప్రకారం మంజూరు చేయడం జరిగింది. అప్పుడు ఉన్న బిఆరస్ శాసనసభ్యుల ఆధ్వర్యంలో శిలాఫలకం వేసి భూమి పూజ చేయడం జరిగింది.ఆ తర్వాత వచ్చిన జనరల్ ఎలక్షన్ లో భాగంగా అట్టి పనులు ప్రారంభం కాలేదు ప్రస్తుతం ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇట్టి శిలాఫలకాన్ని తీసివేసి ఉప్పరపల్లి క్రాస్ దగ్గర ఉన్న అసైన్డ్ భూమిలో అట్టి హాస్పిటల్ నిర్మాణాన్ని చేపట్టాలని కేవలం సర్పంచులు గెలవాలనే ఆలోచనతో మరల భూమి పూజ చేయడం జరిగింది, ప్రస్తుతం వర్ధన్నపేట మున్సిపాలిటీలో ఎన్నికలు రాగానే అక్కడ హాస్పిటల్ లేదు మళ్ళీ వర్ధన్నపేటలో వంద పడకల హాస్పిటల్ నిర్మాణం చేస్తానని మరల నిన్న భూమి పూజ చేయడం జరిగింది కేవలం రాజకీయ లబ్ధి కోసం మాత్రమే వర్ధన్నపేట ప్రజల పైన ఎలాంటి ప్రేమ లేదు అనడానికి నిలువెత్తు నిదర్శనం.నిన్న వర్ధన్నపేటలో జరిగిన 15 కోట్ల అభివృద్ధి పనులకు వరంగల్ జిల్లా కలెక్టర్ హాజరైనారు దానికంటే ముందు జరిగిన హస్పటల్ నిర్మాణానికి భూమి పూజకు కలెక్టర్ పాల్గొనక పోవడం ఎమ్మెల్యే కి హాస్పిటల్ పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం రాజకీయమే పరమవదిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు దయచేసి వర్ధన్నపేట నియోజకవర్గం నీకు రాజకీయ జన్మనిచ్చింది దీనిపైన చిత్తశుద్ధి ఉంటే వర్ధన్నపేట లో 100 పడకల హాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ ఎన్నికల ఇంచార్జ్ చింతల యాదగిరి,పోలపల్లి రామ్మూర్తి,సీనియర్ నాయకులు సిలవేరు కుమార స్వామి,తుమ్మల యాకయ్య తోటకూర రాజమణి కొండేటి శ్రీనివాస్ అంగోత్ బిక్షపతి భూక్య రామన్న భూక్య గోర,బాలరాజ్ శ్రీనివాస్ కొండేటి సుధాకర్ జను రాములు ప్రభాకర్ కొండేటి సంపత్ పులి సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఇంకుడు గుంతల పనులు ప్రారంభం

**- సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ**


**వెంకటాపూర్ జనవరి 21 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో గ్రామ అభివృద్ధి దిశగా చేపట్టిన ఇంకుడు గుంతల పనులను గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించడం ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని, భవిష్యత్?లో తాగునీటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు.గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు పరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు,వార్డు సభ్యులు నల్ల కోటి,బానోత్ సునీల్,అన్న బోయిన శ్రావణ్,కనుకుంట్ల బిక్షపతి,సీనియర్ నాయకులు పిట్ట విజయ బాబు,జాకీర్,చేరాలు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లంపల్లి మండలకేంద్రంలో చోరీ

**- మెరుగు రవి ఇంట్లోకి చొరబడి 6 తులాల బంగారం,రూ.35 వేల నగదు అపహరణ**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా మల్లంపల్లి మండలకేంద్రంలో దొంగల దుశ్చర్య మరోసారి కలకలం రేపింది.మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన మెరుగు రవి అనే వ్యక్తి నివాసంలోకి గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు.ఇంటి యజమాని కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. దుండగులు ఇంట్లో ఉన్న సుమారు 60 గ్రాములు(6 తులాలు)బంగారు ఆభరణాలతో పాటు రూ.35 వేల నగదు అపహరించారు. చోరీ విషయం తెలుసుకున్న బాధితుడు వెంటనే పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి,క్లూస్ టీమ్?ను రంగంలోకి దింపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవలి కాలంలో మల్లంపల్లి మండలకేంద్రంలో చోరీలు పెరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.





## సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ మండల స్థాయి బహుమతులు, సన్మానం

**కొడకండ్ల, జనవరి 21 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుదవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్లో మండల స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్ బహుమతులను అందజేశారు.




ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రం పై ఆసక్తి పెంపొందించడమే ఈ పరీక్ష ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి కొడకండ్ల మండల ఎంఈఓ గ్రేస్ కేజియా రాణి మేడం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జెడ్పీఎస్?ఎస్ కొడకండ్ల ఇంచార్జ్ హెచ?ం చంద్రమౌళి చేతుల మీదుగా క్విజ్ కాంపిటీషన్ ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల స్థాయి టాలెంట్ టెస్ట్?లో ఫస్ట్ ప్రైజ్ టి. సంజనా టి.జి.ఆర్.ఎస్.గర్ల్స్ కొడకండ్ల, సెకండ్ ప్రైజ్ కె. లక్ష్మీ ప్రసన్న టి.జి.ఆర్.ఎస్. గర్ల్స్ కొడకండ్ల, థర్డ్ ప్రైజ్ బి. లోహిత్ జెడ్పీహెచ్?ఎస్, మొండ్రాయి. విజయం సాధించారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు అందించేందుకు ఇంచార్జ్లు జి. విజయశ్రీ, ఎన్. నవీన్ కుమార్ తమ స్వంత ఖర్చుతో బహుమతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందజేశారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ స్థానాలు సాధించిన విద్యార్థుల సంబంధిత ఉపాధ్యాయులను కూడా సన్మానించడం జరిగింది.ఈకార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినీలు సుజాత, లక్ష్మీ ఉపాధ్యాయులు సమ్మయ్య, రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**చిట్యాల ( ప్రజా జ్యోతి) జనవరి 21,**పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కట్కూరి నరేందర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగవ వార్డు సభ్యుడు తౌటం నవీన్, సంఘం కోశాధికారి సామల రాజేందర్, కొక్కుల సదానందం, కొక్కుల రాములు క్యాతం మార్కండేయ, సామల రమేష్ కందుల రమేష్ చింతకింది దశరథం సామల కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండే మేడారం జాతర ప్రారంభమైనట్లు లెక్క

**- మేడారంలో ఘనంగా మండ మెలిగే పండుగ వేడుకలు**

**- సమ్మక్క, సారలమ్మ ఆలయాల శుద్ధి- గ్రామ దేవతలకు పూజారుల మొక్కలు**

**- సమ్మక్క సారలమ్మ గుడుల వద్ద తోరణాలతో అలంకరణ**

**- రాత్రి అంతా సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజారుల జాగారాలు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**

ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరు గాంచిన మేడారం మహా జాతరకు అంకురార్పణలో ప్రధాన ఘట్టం మండమెలిగే పండుగను బుధవారం పూజారులు ఘనంగా నిర్వహించారు.మహా జాతరకు సరిగ్గా వారం ముందు ఆలయ పూజారులు ఈపండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మండ మెలిగే పండుగతో జాతర ప్రారంభమైనట్లుగా ఆదివాసీలు భావిస్తారు. సమ్మక్క కొలువైన మేడారం, సారలమ్మ ఉన్న కన్నెపల్లి, కొండాయిలోని గోవిందరాజు, పూనుగొండ్లలోని పగిడిద్ద రాజు గుడులను బుధవారం వేకువజామునే పూజారులు ఆలయాలను పుట్టమట్టితో గుడులు అలికి...మామిడి తోరణాలతో పూజారులు అలంకరణ చేశారు. మేడారంలోని సమ్మక్క ప్రధాన పూజారి ఇంటి నుండి డప్పుచప్పుళ్ల,డోలు వాయిద్యాల నడుమ పసుపు,కుంకుమలతో మేడారం చుట్టూ ఊరేగింపు నిర్వహించి,గిరిజన ఆడ పడుచులు సమ్మక్క గుడికి వెళ్లి పూజలు,గ్రామ బొడ్రాయికి శుద్ధ జలంతో అభిషేకాలు,పూజలు నిర్వహించి బూరుగు కొమ్మలతో దిష్టితోరణాలు కట్టారు.ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం ఉపవాస దీక్షలతో మండ మెలిగే పండుగ చేస్తారు. ఇవాళ రాత్రి గద్దెల చెంత పూజలు చేసి తల్లులకు నైవేద్యాలు సమర్పించి



గురువారం ఉదయం ఆదివాసీ ఆచార సంప్రదాయాల ప్రకారం ఉపవాస దీక్షలతో మండ మెలిగే పండుగ చేస్తారు. ఇవాళ రాత్రి గద్దెల చెంత పూజలు చేసి తల్లులకు నైవేద్యాలు సమర్పించి రేపు ఉదయం వరకు పూజలు నిర్వహిస్తారు.ఈ క్రమంలో రాత్రి కొంత సమయం వన దేవతల దర్శనాలు నిలిచి పోనున్నాయి. ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ప్రధాన మహా జాతర ప్రారంభం కానుంది.మొదటి రోజున సారలమ్మ,పగిడిద్ద రాజు, గోవిందరాజులను గద్దెల వద్దకు తీసుకువస్తారు.ఇక రెండవ రోజు చిలకలగుట్ట దిగి సమ్మక్క గద్దెల వద్దకు చేరుకుంటుంది.ఇప్పటికే జాతర ప్రారంభం కానున్న భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## చెల్పూర్లో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన పద్మశాలి సంఘం నాయకులు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 21 :**

శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ మహర్షి జయంతి బుధవారం గణపురం మండలం చెల్పూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు: దుంప నర్సయ్య, అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులుక్యాతం. సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శిభీమనేని సత్యనారాయణ గారు, గౌరవ అధ్యక్షులు:గొనె:భాస్కర్ లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. జయంతి వేడుకల్లో ఉపాధ్యక్షులు చెలిమల రాజేందర్ చెల్పూర్ గ్రామ సర్పంచ్ కావటి రజిత రవి ఉప సర్పంచ్ పొనగంటి మలహాల్ రావు మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న మాజీ ఎంపీటీసీ సభ్యులు చెన్నూరి రమాదేవి మధుకర్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కాంబత్తుల ప్రభాకర్, చెల్పూర్ పద్మశాలి సంఘం



చెల్పూర్ గౌరవ అధ్యక్షులుఅందే. రమేష్, ఉపాధ్యక్షులుఅందే శంకర్ ప్రధాన కార్యదర్శిబూర. ప్రవీణ్, కోశాధికారిదుంపరమేష్,సభ్యులుమండలసంతోష్, బూర మల్లికార్జున్, అవంచ సదానందం, దుంప రాజు, సామల సుధాకర్, మోతుకూరి రవి దుంప సారయ్య,సామల చంద్రయ్య, సామల నర్సింగం, చెలిమల. సతీష్, రెబ్బ శ్రీను, రెబ్బ శ్రీకాంత్, గుండ సుధాకర్ దుంప గణేష్, కూరపాటి భిక్షపతి,బూర వెంకటేష్, కందకట్ల ప్రభాకర్, దుంప రాజమొగిలి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్‌కు సన్మానం

**చెన్నారావుపేట జనవరి 21( ప్రజా జ్యోతి):**

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా విజయం సాధించిన బుర్ర సుదర్శన్ గౌడ్ కు,వార్డ్ మెంబెర్స్ బండి చిన్ని,మేడి మాధవి లకు పాపయ్యపేట గౌడ సంఘం కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్,గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి స్వామి సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ కు శాలువా తో కంట మహేశ్వర స్వామి దేవాలయం వద్ద సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మేడి భిక్షపతి గౌడ్,బుడిగె నరేందర్ గౌడ్,బండి రమేష్ గౌడ్,మేడి రమేష్ గౌడ్, బుడిగే వెంకటేశ్వర్లు,మేడి సంతోష్ గౌడ్,గోపగాని వేణు గౌడ్ , కత్తి చంద్ర మౌళి గౌడ్,పెరుమాండ్ల చక్రపాణి గౌడ్,పల్లె సతీష్ గౌడ్, బుడిగే సమ్మయ్య గౌడ్ ,పూజారి యాదగిరి గౌడ్,బత్తిని రాంబాబు గౌడ్, బుడిగే అశోక్ గౌడ్,పల్లె వెంకన్న గౌడ్, బుడిగే యుగంధర్



గౌడ్,ఆకుల రాములు గౌడ్, బుడిగే సుదర్శన్ గౌడ్,బుర్ర అరుణ,బొల్లపల్లి రమ ,ఆకుల కోమల,కోటగిరి రజిత తదితరులు పాల్గొన్నారు.

## నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం 2026
## నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి):** నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లో మంత్రివర్యులు కొండా సురేఖ క్యాంపు కార్యాలయంలో వారి చేతుల మీదుగా నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించి, జిల్లాలోని దివ్యాంగుల సమస్యల గూర్చి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ పత్రంలో ప్రతి జిల్లాకు ఒక వికలాంగుల భవనం ఏర్పాటు చేయాలని వివరించడం జరిగింది. వెంటనే మంత్రివర్యులు స్పందించి జిల్లా కలెక్టర్ కి దివ్యాంగుల కమిటీ భవనానికి సంబంధించిన స్థలమును కేటాయించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం దివ్యాంగుల ఓటు బ్యాంకు ను గుర్తించి దివ్యాంగులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది. అట్టి విషయంలో స్పందించిన మంత్రివర్యులు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో దివ్యాంగులు ముందుకు రావాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే మేడారం జాతరలో దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారని తెలియజేయడం జరిగింది. దీనికి గాను రాష్ట్ర మరియు జిల్లా దివ్యాంగ కమిటీ సభ్యులు సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, గడల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా సహాయ కార్యదర్శి చెన్నూరి మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పాము కాటుతో ప్రాణాపాయ స్థితిలో చేరిన
## రోగిని కాపాడిన వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్యులు

**వరంగల్ సిటీ, జనవరి 21(ప్రజాజ్యోతి):** మెడికవర్ హాస్పిటల్, వరంగల్?లో పాము కాటు కారణంగా అత్యంత ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక రోగిని వైద్యులు సకాలంలో చికిత్స అందించి విజయవంతంగా కోలుకునేలా చేశారు. కుడి పాదానికి పాము కాటు కావడంతో రోగి తీవ్రమైన నొప్పి, వాపు, హీమోటాక్సిక్ ఎన్వెనోమేషన్ లక్షణాలతో పాటు కుడి కాళ్లలో సెల్యూలైటిస్ సమస్యతో ఆసుపత్రికి చేరుకున్నారు. పరిస్థితి మరింత తీవ్రమవుతూ, పేషెంట్?కు మూత్రం రక్తంగా మారడం (హీమాచ్యూరియా)తో పాటు కిడ్నీలు మరియు లివర్?పై తీవ్ర ప్రభావం పడినట్లు వైద్య పరీక్షల్లో వెల్లడైంది. రోగి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆయనను సమగ్రంగా పరిశీలించి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డా. సునీత లకావత్ గారి పర్యవేక్షణలో అత్యవసర చికిత్స ప్రారంభించారు. వైద్య బృందం తక్షణమే యాంటీ-స్నేక్ వెనమ్ చికిత్స అందించడంతో పాటు శిరోజన్య ద్రవాలు, యాంటీబయోటిక్స్, అవయవాలను రక్షించే సహాయక చికిత్సలు అందించారు. కిడ్నీ మరియు లివర్ ఫంక్షన్లను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, అవసరమైన అన్ని అధునాతన సదుపాయాలతో చికిత్స కొనసాగించారు. మెడికవర్ హాస్పిటల్?లో అందుబాటులో ఉన్న అన్ని అత్యాధునిక వైద్య సౌకర్యాలు మరియు బహుశాఖల నిపుణుల సమిష్టి (టీమ్ ఆఫ్ కన్సల్టెంట్స్) సమన్వయంతో చేసిన చికిత్స వల్ల రోగి చికిత్సకు మంచి స్పందన చూపించారు. ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడటంతో రోగిని డిశ్చార్జ్ చేశారు. ఈ సంఘటన పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స పొందడం ఎంత కీలకమో మరోసారి స్పష్టం చేశారు. అలాగే వరంగల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ అందిస్తున్న సకాలిక, నిపుణుల ఆధారిత, ప్రాణాలను కాపాడే అత్యవసర వైద్య సేవలకు ఇది మరో బలమైన నిదర్శనంగా నిలుస్తోంది.

MEDICOVER
HOSPITALS
WARANGAL

## విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ భద్రతపై
## అవగాహన కల్పించిన జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి




**జనగామ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణంలోని విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బుదవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనగామ బస్టాండ్ సమీపంలోని ప్రెస్టన్ జూనియర్ కాలేజీ గ్రౌండ్ ఆవరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, వేగ పరిమితిని మించి వాహనాలు నడిపితే కలిగే నష్టాలపై విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. అలాగే ద్విచక్ర వాహనాలపై ఇద్దరికి మించి ఎక్కి, పరిమితి మించి వాహనం నడపకూడదని స్పష్టంగా తెలియజేశారు. మొబైల్ ఫోన్ల ద్వారా జరిగే నష్టాలు, ఆన్?లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా అమ్మాయిలకు మొబైల్ యాప్?ల ద్వారా జరిగే మోసాలు, భద్రతా లోపాలపై వివరించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎస్సై చెన్నకేశవులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లు, జనగామ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదుల పిల్ల కాలువలు ఎప్పుడు పూర్తి
### పాలకులు మారిన సాగునీటి కాలువలపై ఇంత నిర్లక్ష్యమా
### సిపిఎం మండల శాఖ



**పాలకుర్తి జనవరి 21/ ప్రజా జ్యోతి /** మండలం లో దేవా దుల ఫోరెల్. పిల్ల కాలువలకు భూసేకరణ జరిగి 8 ఏండ్లు గడుస్తున్న పూర్తి చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు అన్నారు.బుధవారం మండలంలోని తిరుమలగిరి, ఈరవెన్ను గ్రామాలకు సంబంధించిన దేవాదుల పిల్ల కాలువకు ఫోర్ ఎల్ ను రైతులతో కలిసి సిపిఎం బృందం సందర్శించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పెండింగ్లో ఉన్న దాదాపు 100 మీటర్లు పొడవైన పరిధిలో ఆగిపోయిన కాలువ స్పాట్ ను అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని పూర్తి చేయాలన్నారు.రైతులు తమ విలువైన భూములు కోల్పోయారని మిగిలిన పంట భూములకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరతోనే భూములు ఇచ్చారని రైతులు తెలిపారని అన్నారులికాల్వ పూర్తి చేయుటకు నిర్ణీత సమయం ఉండదా అని వారు ప్రశ్నించారు,లిఇప్పటికైనా ప్రభుత్వం సేకరించిన విలువైన భూముల్లో తగు చర్యలు చేపట్టి సాగునీటి పిల్ల కాలువల సమస్యను పరిష్కరించాలని లేనియెడల సంబంధిత బాధిత రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారులిఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, నాయకులు తాటికాయల జానీ, రైతులు ఉప్పునూతల గట్టుమల్లు, మట్ట అనిల్, కౌడగాని సుధాకర్, ఈర్ల నరసయ్య, నక్క అంజయ్య, ఉప్పునూతల అంజయ్య, ఈర్ల ప్రవీణ్, నక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ దూషించిందని
## కలెక్టర్ డీఎంహెచ్వోకు ఫిర్యాదు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 21:** గణపురం మండల కేంద్రంలో పనిచేసే ఆశ వర్కర్ తమను తీవ్రంగా దూషించి అవమానించిందని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ లకు మండల కేంద్రానికి చెందిన పల్లెబోయిన శివశంకర్ ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే పల్లెబోయిన శివశంకర్ సోదరి కుమారుడు నెలన్నర వయస్సు గల శిశువుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేయవలసిన ఇంజక్షన్ విషయమై ఈనెల 17 శనివారం నుండి ప్రతీ రోజు ఫోన్ ద్వారా సంప్రదించిన సందర్భంలో మీరు వేరే దగ్గర అత్తగారింటి దగ్గర నివాసం ఉంటారు. మీరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కాలేదని ఇక్కడ ఇంజక్షన్ వేయడం కుదరదు బుక్ అక్కడే ఉంటుంది కనుక డాక్టర్ ఒప్పుకోదని చెప్తూ కనీసం 4 రోజులుగా స్థానిక ఏఎన్ఎంకు కూడా సమాచారం అందించలేదని శివశంకర్ తన ఫిర్యాదులు పేర్కొన్నాడు. మళ్లీ అనంతరం 20 మంగళవారం స్థానిక వైద్యురాలు అల్లూరి అనూష ను కలిసి న సందర్భంలో వారు ఎక్కడైనా ఇంజక్షన్ వేస్తారని చెప్పారని. వైద్యురాలు సలహా మేరకుఆశ వర్కర్ ని కలవండి అనగా మళ్ళీ గంగారపు రమ కు ఫోన్ చేసి అడిగిన సందర్భంలో, ఆశా వర్కర్ విధుల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరించడమే కాకుండా, మా ఇంటి వద్దకు వచ్చి అత్యంత దురుసుగా, నోటితో చెప్పలేని విధంగా అవమానకరంగా ప్రవర్తించారని. ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోమని మమ్మల్ని ఏం చేయలేరని మాట్లాడడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్రమైన అసభ్య పదజాలం, బెదిరింపులు ప్రజాసేవా నియమావళికి విరుద్ధమైన ప్రవర్తనపై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



# తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ధ్వంసం చేస్తారా

**-తెలంగాణ వ్యతిరేకులారా ఖబర్దార్ -ప్రజా సంఘాల నాయకులు**

**మహాముత్తారం,జనవరి 21. ప్రజాజ్యోతిః**
తెలంగాణ అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన అమరవీరుల స్థూపాన్ని కాంట్రాక్టర్లు, ఆర్ అండ్ బి అధికారులు ధ్వంసం చేసి తొలగించడం సిగ్గుచేటని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి ఐత బాపు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యమ కాలంలో మహాముత్తారం మండలం యామన్ పల్లి చౌరస్తాలో 2013 లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని తొలగించడం హేయమైన చర్యా అని అన్నారు. తొలగించిన అమరవీరుల స్థూపాన్ని వెంటనే నిర్మించాలని పూర్తి బాధ్యత కాంట్రాక్టర్ అధికారులు వహించాలని బాపు డిమాండ్ చేశారు.తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మితమైన తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని అలాగే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి కాంట్రాక్టు లైసెన్సులు రద్దు చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా



ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీకా కిరణ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవల్లి రావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు, ప్రధాన కార్యదర్శి పుల్యాల సురేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి కాసర్ల రాజ్ కుమార్, భానోత్ రాజు నాయక్, ఏఐఏయస?స్ కార్యవర్గ సభ్యులు పులియాల దుర్గేష్ జనగం రాజయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గట్టమతల్లి ఎదురు పిల్ల పండగ

**- ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లాఅధ్యక్షుడు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయం ప్రకారం ఆదివాసీ నాయక పోడ్ సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు గట్టమ్మ ప్రధాన పూజారి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో గట్టమ్మ ఎదురు పిల్ల పండగను ఘనంగా నిర్వహించారు.ఆదివాసీ నాయక పోడ్ గట్టమ్మ పూజారులు ఉదయాన్నే కుటుంబంతో సహా లేచి స్నానం ఆచరించిన అనంతరం గట్టమ్మ వద్దకు ప్రధాన పూజారులు చేరుకొని గుడి ఆవరణ ప్రదేశంలో పూలతో గుడి ఆవరణ మొత్తం పూలతో అలంకరణ చేసి అనంతరం ఉదయాన్నే 4 గంటలకు ప్రధాన పూజారులు గట్టమ్మ దేవాలయానికి వెనుక భాగంగా ఉన్న అడవుల్లో 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గట్టమ్మతల్లి తిరిగిన 3గుహల (స్వరంగంలు)ఆనవాళ్ళలో ప్రధాన పూజారులు పట్టు వస్త్రాలు ధరించి ఐదు మట్టి కుండల నీటితో కుంకుమ, భరణిలతో నిమ్మకాయ గుడ్డు అగరబత్తులతో గుహల వద్దకు వెళ్లి గట్టమ్మ తల్లి తిరిగిన ఆనవాళ్ళలో ఆదివాసీ నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి కొబ్బరి కాయకొట్టి దీపదూపనైవేద్యం సమర్పించిన అనంతరం తిరిగివనంలో నుండి పూర్వం ఉన్న గట్టమ్మతల్లి వద్దకు చేరుకొని అక్కడ పూజలు సమర్పించిన అనంతరం ప్రస్తుతం ఉన్న గట్టమ్మ గుడి దేవాలయానికి వచ్చి పూజారులు నిర్వహించి గట్టమ్మతల్లికి బండారి సమర్పించిన అనంతరం ఎదురు పిల్ల పండగ ప్రారంభమైందని అన్నారు. గట్టమ్మతల్లి పూజారులు అందరూ ఉదయం 10 గంటలకు శుభ్రం చేసుకుని బోజనం చేసి ఇంకొక బోనంతో ములుగు జిల్లా కేంద్రంలోని ఆదివాసీ నాయక పోడ్ కమిటీ హాల్ నుండి గట్టమ్మ తల్లి ఎదురు పిల్ల పండగను అంగరంగ వైభవంగా డప్పు వాయిద్యాలతో సన్నాయి మేళాలతో ఆదివాసీ నాయక పోడ్ ఆరాధ్య దైవం లక్ష్మీ దేవర్లతో డప్పువాయిద్యాల తో లక్ష్మీదేవి,కృష్ణ స్వామి , పోతురాజు,పంచ పాండ వులు ,ఎర్రగొండ రాక్షసి, తెల్లగొండ రాక్షసి ,నాయక పోడుల మాస్కులతో ఆదివాసుల నృత్యాలతో మేడ రాజ్యానికి అంగ రక్షకరాలుగా ఉన్న గట్టమ్మ తల్లులు ఏడుగురు అక్కా చెల్లలో భాగమైన ములుగు గట్టమ్మతల్లికి ఆదివాసులకు మంచి రోజులుగా ఉన్న మాగ శుద్ధరోజులలో గట్టమ్మతల్లి ఎదురుపిల్ల పండగను ఆది వాసీ నాయకుడు ఆచార సంస్కృతి సంప్రదాయాల ప్రకారం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ సంప్రదాయం మా తాతల తరం నాటి నుండి నేటి వరకు కూడా కొనసాగిస్తూ గట్టమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు.ములుగు జిల్లా కేంద్రం నుండి గట్టమ్మ వద్దకు భారీగా ర్యాలీ వచ్చిన అనంతరం గట్టమ్మగుడి చుట్టూ మూడు ప్రదర్శనలు చేసి గట్టమ్మతల్లికి బోనం సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్క గద్దెలకు బోనాలతో దీప దూప నైవేద్యాలు అర్పించిన అనంతరం గట్టమ్మతల్లి ఎదురుపిల్ల ముగుసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గట్టమ్మ ప్రధానపూజారులు కొత్త సదయ్య,కొత్త లక్ష్మయ్య, ఆకుల మొగిలి,అరిగెల సమ్మయ్య,ఆకుల రాజు, ఆకుల రఘు,కొత్త రవి,చిర్ర ముతేష్,చిర్ర రాజేందర్, ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లానాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ నూతన అధ్యక్షుడు కోశాధికారి ఎన్నిక





**కొడకండ్ల, జనవరి 21 (ప్రజాజ్యోతి) :**
బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ నూతన అధ్యక్షుడిగా గుర్రం రమేష్, కోశాధికారిగా కొండ్రాతి నరేష్ లను కమిటీ సభ్యులు బుధవారం ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్ర్యమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, రవి, వేణు ఎన్నిక ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ సభ్యుల నమ్మకాన్ని కోల్పోకుండా బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని, సామాజిక బాధ్యతను గుర్తు ఎరిగి ఉంటానని రానున్న రోజుల్లో ఎంతోమందికి సహాయాల అందించే స్థాయికి సొసైటీని తీసుకొస్తానని తెలిపారు.

# ప్రజా నిరసన ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



**నర్సంపేట జనవరి 21 (ప్రజా జ్యోతి):**
నర్సంపేట బిఆర?స్ పార్టీ తలపెట్టిన ప్రజా నిరసన ర్యాలీని పోలీసులతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.అనుమతుల కోసం అప్లికేషన్స్ పెట్టిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వం నిన్న కార్యక్రమానికి అనుమతులు ఉన్నవి ర్యాలీ చేసుకోండి అని చెప్పి నా పోలీసులు.కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో ,నేడు తీర సమయానికి మీ ర్యాలీకి అనుమతి లేదు అని అడ్డుకున్న పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం...నర్సంపేటలో రాజకీయ పార్టీల ర్యాలీలు నిషేధించారా. లేదా ఈ రోజు ఏమైనా ప్రత్యేక జీవోలు తీశారాప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలకు ప్రజాల సమస్యను ప్రభుత్వానికి తెలిసే విధంగా ర్యాలీలు నిరసనలు తెలిపే హక్కు ఉంది.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష ర్యాలీలను అడ్డుకోవడం సిగ్గుచేటు.బిఆరస్ పార్టీకి ఉన్న ప్రజాబలాన్ని చూసి తట్టుకోలేక ప్రజా నిరసన ర్యాలీని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓడిపోతామని భయం పట్టుకుంది.

# నూతన నర్సరీ ప్రారంభించిన సర్పంచ్



**ఖానాపురం/జనవరి:21 (ప్రజా జ్యోతి) :**
ఖానాపురం మండలం మంగళ వారి పేట గ్రామపంచాయతీ పరిధిలో నూతన నర్సరీ ని బుధవారం సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నర్సరీ ద్వారా పదివేల మొక్కలను పెంచేందుకు ప్రణాళిక రూపొందించమన్నారు. వర్షాకాల సీజన్లో మొక్కలను నాటి, సంరక్షించేందుకు పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూషబోయిన రాజు, వార్డ్ మెంబర్ గొంది నరసయ్య, మాజీ సర్పంచ్ లావుడియా రమేష్, పంచాయతీ కార్యదర్శి యుగేందర్, క్షేత్ర సహాయకుడు పులిగిల్ల శ్రీశైలం, కారోబార్ ఐలు మల్లు తదితరులు ఉన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి పూజలో డీసీపీ

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 21 ( ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా బుదవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలోని లింగాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్వయంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక హారతి సమర్పించారు. మాఘమాస ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందిన డీసీపీ జిల్లా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.



# ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులు, యువత అవగాహన పెంపోందించుకోవాలి

**అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే, వరంగల్ పోలీస్ కమిషనర్**



**హసన్‌పర్తి,జనవరి-21(ప్రజాజ్యోతి):** యువత ట్రాఫిక్ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని ముఖ్య అతిథులు సూచించారు.హసన్ పర్తి మండలం భీమారం పరిధిలోని ఎస్వీఎస్ నైపుణ్యాభివృద్ధి పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, పోలీస్ అధికారులు పూల మొక్క అందజేసి అతిథులను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం చట్టబద్ధమైన నిబంధనే కాకుండా ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని తెలిపారు. అలాగే కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ ధరించాల్సిందేనని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ప్రస్తుత సమాజంలో యువత గంజాయి, మత్తు పదార్థాలు వంటి చెడు వ్యసనాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని అన్నారు. విద్యార్థులు, యువకులు ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.క్రీడలతోనే సమగ్ర అభివృద్ధితెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, ఆరోగ్యవంతమైన యువతే రాష్ట్రానికి బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు క్రీడలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. యువత మత్తును వదిలి మైదానాలకు చేరుకోవాలని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, ట్రాఫిక్ విభాగం సిబ్బంది, విద్యార్థులు, యువకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి తొలి సమావేశం

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (ప్రజా జ్యోతి):** లోక్ భవన్‌లో బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు విష్ణుదేవ్ వర్మ (జిష్ణుదేవ్‌వర్మ) హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో మానవతా సేవలను మరింత విస్తృతం చేయాలని, యువత, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో గ్రామస్థాయికి సేవలను తీసుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం, విపత్తు నిర్వహణ, రక్తదానం, పోషణ రంగాల్లో రెడ్‌క్రాస్ పాత్రను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో రాష్ట్ర ఏజీఎం నిర్వహణ, కార్యకలాపాల విస్తరణ, రక్తదాన శిబిరాల ద్వారా దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచేలా కార్యాచరణ, శాశ్వత సభ్యత్వాల పెంపు, జూనియర్-యూత్ రెడ్?క్రాస్ బలోపేతం, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సుల



నిర్వహణపై చర్చించారు. ప్రతి జిల్లాలో రెడ్‌క్రాస్‌ను బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.దాన కిషోర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనితారామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీ ఆయెషా మస్రత్ ఖణం, ప్రత్యేక కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, హనుమకొండ జిల్లా చైర్మన్ డా.పి.విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ వీ శ్రీనివాస్, వివిధ జిల్లాల రెడ్‌క్రాస్ చైర్మన్?లు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని దర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి





**హనుమకొండ జనవరి 21 (ప్రజాజ్యోతి)** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం ఉదయం తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి సతీమణికి ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆలయ ఈ.ఓరామల సునీత, భద్రకాళి శేషు అయ్యగారు, వేద పండితులు, వేదవిద్యార్థులు వేదస్వస్తి మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్, రామల సునీత తెలియచేశారు

# రైతు రక్షణ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**అభినందించిన అడిషనల్ కలెక్టర్ రవికుమార్**



**ఎల్కతుర్తి జనవరి 21 (ప్రజా జ్యోతి)** రైతుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్న ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ తెలంగాణ రైతు రక్షణ సమితినీ హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్ .రవికుమార్ అభినందించారు. బుధవారం రైతు రక్షణ సమితి నాయకులతో కలిసి ఆయన తమ ఆఫీసులో రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన -2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు భాస్కర్ హింగే, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, జిల్లా సహాయ కార్యదర్శి అంబీరు శ్రీనివాస్, ఎల్కతుర్తి మండల ప్రధాన కార్యదర్శి కె మాధవరావు, పరకాల అధ్యక్షుడు మధుకర్, పాల్గొన్నారు.

# మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శనిగరపు సందీప్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక

**ఎల్కతుర్తి జనవరి 21 (ప్రజాజ్యోతి)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ ల ఫోరం కమిటీని ఎల్కతుర్తి మండలంలో ఉన్న 11 గ్రామాల ఉప సర్పంచులు అందరు కలిసి ఏకగ్రీవంగా దండేపల్లి గ్రామానికి చెందిన శనిగరపు సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు గోపాల్పూర్ గ్రామ ఉప సర్పంచ్ మారుపాక సందీప్, గౌరవ అధ్యక్షులుగా బావుపేట్ గ్రామానికి చెందిన మేకల బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 11 గ్రామాల ఉప సర్పంచులు కలిసి ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. మన కృషి కోసం అహర్నిశలు కృషిచేసి ఇది ఒకటి మన అభివృద్ధికి పాటు పాటుపడతానని తెలియజేశారు. నా ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# కాజీపేట ఆర్అండ్‌బీ పనుల పరిశీలన

**పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని ఆదేశాలు**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (ప్రజా జ్యోతి):**



కాజీపేట ఫాతిమా నగర్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం ఆర్ బి శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, పనులను వేగవంతం చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, కొంత జాప్యం ఉన్నప్పటికీ త్వరలోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

## కుడా చైర్మన్ ఇనుగాల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 21, (ప్రజా జ్యోతి):** హనమకొండ జిల్లా పరిధిలో వివిధ మండలాల నుండి భూ యజమానులు 130 ఎకరాలలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థచే లాండ్ పూలింగ్ ద్వారా అభివృద్ధి పరుచుటకు గాను ముందుకు రావడం జరిగినది. అందులో ఆత్మకూరుకు సంబందించిన భూ యజమానులు తమ స్వంత భూములను 21ఎకరాలు అభివృద్ధి కొరకు ఇచ్చి కుడా వారితో డెవలప్మెంట్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేసినారు. ఈ సందర్భముగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ చాహత్ బాజపాయి భూ యాజమానులను అభినందించి త్వరలోనే వారి భాగస్వామ్యంతో డెవలప్మెంట్ పనులు పూర్తి చేయగలమని తెలిపినారు. రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్తితుల దృష్ట్యా, కూడా వారిని ఆసక్తిగల భూ యజమానులు సంప్రదించినచో వరంగల్ మరియు హనమకొండ జిల్లాలో ప్రణాళికా బద్దమైన లేఔట్ భూముల అబివృద్ధి జరుగుతుందని అందులో అన్నీ సౌకర్యములతో మాడెల్ లేఔట్ జరపబడుతుందని తెలిపినారు. అదే విదంగా, వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలో ఊనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో రోడ్డు లు వేసి 145 ఏకరములలో కుడా వారిచే లావుని పట్టాదారుల భాగస్వామ్యంతో యూని సిటీ మాడెల్ లేఔట్ ని అబివృద్ధి పరుస్తున్నాము.

# ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే నాగరాజు

### దేవన్నపేటలో రూ.60 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**హసన్‌పర్తి,జనవరి-21(ప్రజాజ్యోతి):** ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ముందుకు సాగుతోందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు అన్నారు. అవసరమున్న ప్రతి డివిజన్‌లో పార్టీలకు అతీతంగా చరిత్రలో నిలిచే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నేడు 65వ డివిజన్ హసన్‌పర్తి మండల పరిధిలోని దేవన్నపేట గ్రామంలో సుమారు రూ.60 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు శాసనసభ్యుడు నాగరాజు, మేయర్ గుండు సుధారాణి కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని ఏఎన్?ఎం, ఆశ కార్యకర్తలు శాసనసభ్యుడికి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన, త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చేపట్టిన పనులను అధికారులు క్షేత్రస్థాయిలోనే పర్యవేక్షిస్తూ ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగేలా చూడాలని ఆదేశించారు. చాలా కాలంగా పెండింగ్?లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాలు, డివిజన్ల రూపురేఖలు మారేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుగులోతు దివ్య, డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షుడు తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్?పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, నాయకులు పోలేపాక అశోక్, మాట్ల విష్ణు, సునీల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల పవన్, బత్తుల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలకు అన్యాయం చేసిన పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్

**పరకాల, జనవరి 21, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పరకాల అభివృద్ధిని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కమిషన్ల కోసమే పనులు ప్రారంభించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కమిషన్ రాకపోవడంతో అభివృద్ధి పనులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పరకాల పట్టణంలో టూ లెట్ బోర్డుల పరిస్థితి దయనీయంగా మారిందని, వ్యాపారాలు లేక వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు ఉద్యమం జరిగిన సమయంలో అప్పటి ఎమ్మెల్యే విదేశీ పర్యటనల్లో మునిగిపోయారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం జిల్లాల పునరుద్ధరణపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నా పరకాలకు అమరవీర జిల్లా, మెడికల్ కాలేజీ తీసుకురావడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాలపై స్పందించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రాజీనామా చేస్తే మళ్లీ బీజేపీ తరఫున గెలిపిస్తామని పేర్కొన్నారు. పరకాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని 22 వార్డుల్లో గెలిపిస్తే పరకాల అభివృద్ధిని చేసి



చూపెడతామని హామీ ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీ స్థాయిలో పోరాడి అయినా పరకాల అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కమిషన్లకు అతీతంగా పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఆర్పి జయంత్ లాల్ ,దేవునూరి మేఘనాథ్ ,కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఎర్ర రామన్న ,సంఘ పురుషోత్తం, దగ్గు విజేందర్ రావు ,కుక్కల విజయ్, బాసాని సోమరాజు, ఎరుకల దివాకర్ ,నాగెల్లి రంజిత్, రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ ,పాలకుర్తి తిరుపతి, సల్పల సురేష్, పైండ్ల రంజిత్, వెలిశెట్టి శారద ,వేముల సదారాణి ,దంచనాదుల సత్యనారాయణ, పావుశెట్టి శ్రీనివాస్, దుబాసి కృష్ణ ప్రసాద్, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, సాదా మధుకర్, కృపేందర్ రెడ్డి, మరాఠి నర్సింగ్, ముత్యాల దేవేందర్, దామ సతీష్, సంగా నరేష్, తడక విక్రం, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు , చంద్రమోహన్ ,పల్లె బోయిన భద్రయ్య, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## -అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానమని స్పష్టం - ఎమ్మెల్యే నాగరాజు



**హసన్‌పర్తి,జనవరి-21(ప్రజాజ్యోతి):** వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి ప్రాంతంలో పలు అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు. సుమారు రూ. కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి, మురుగునీటి కాలువలు, తాగునీటి పైప్‌లైన్, వ్యాయామ కేంద్రం నిర్మాణ పనులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా 66వ డివిజన్?లోని గాంధీ విగ్రహం సమీపంలో సుమారు రూ. కోటి 20 లక్షల నిధులతో రహదారి, కాలువల నిర్మాణ పనులకు, విజయ గార్డెన్స్ సమీపంలో రూ. 14 లక్షలతో పైప్?లైన్ పనులకు, హసన్?పర్తి పెద్ద చెరువు వద్ద రూ. 4.99 లక్షలతో వ్యాయామ కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి తన జీవిత లక్ష్యమని, ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా పాలన అందించడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, ఆరోగ్యం, క్రీడా వసతులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి డివిజన్?లో సమానంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ప్రజాపయోగ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నాణ్యతలో రాజీ లేదు అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రధానమని, నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లు, అధికారులు ఎవరైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పనిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలే తన పాలనకు నిదర్శనమని చెప్పారు. కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పాలన అందిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలు, సహకారంతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, హసన్?పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.